తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
6 ఫిబ్రవరి 2026
పేజీలు : 08



# హస్తం జోరు.. కారు బేజారు!

- రోజురోజుకు డీలా పడుతున్న బీఆర్ఎస్
- ప్రభుత్వ పథకాలే కాంగ్రెస్ కు అస్త్రం
- మంత్రుల వరుస పర్యటనలతో పెరిగిన 'జోష్'
- ఈ నెల 8న జిల్లాకు రానున్న సీఎం
- మరింత పుంజుకోనున్న కాంగ్రెస్
- హస్తం వైపు చూస్తున్న మున్సిపల్ చైర్మన్ పీఠం

భూపాలపల్లి మున్సిపాలిటీలో హస్తం జోరుకు.. కారు బేజార్ అవుతుంది.. రోజురోజుకు బీఆర్ఎస్ డీలా పడుతుంది.. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రంగా ప్రజల్లో దూసుకుపోతున్నారు.. భూపాలపల్లి వివిధ శాఖల మంత్రులు వరుస పర్యటనలు చేయడం కాంగ్రెస్ లో 'జోష్' పెరిగింది.. ఈ నెల 8న జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రానుండడం కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని, బలోపేతం కానుంది..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

వార్త మెయిన్ 7లో



## పేద విద్యార్థిని విన్యాశ్రీకి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

- అందజేసిన గ్రామస్థులు

**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని అప్పరాజుపల్లి గ్రామనికి చెందిన బెజ్జం లక్ష్మయ్య గత 16న అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కూతురు బెజ్జం విన్య శ్రీ ఉన్నత చదువులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పార్టీలకతీతంగా ఉమ్మడి అప్పరాజుపల్లి గ్రామ దాతలు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ దాతల సహకారంతో సమీకరించిన ఒక లక్ష రూపాయల చెక్కును లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయం విద్య కొనసాగింపునకు ఎంతో ఉపయోగపడుతుందని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య చందర్, సన్నూరి శ్రీనివాస్, నర్రా కుమార్, మెండ్రాతి సర్దార్, తవ్వల జయపాల్, మహమ్మద్ సల్మాన్, గాంధీ వెంకన్న, చిలుకూరి వెంకన్న, ఇస్లావత్ పాండ్య, వేముల రవీందర్, పట్టాభి మల్లేష్, పిట్టల మధు, మండల శ్రీను, గుగ్గిళ్ల విజయ్, మన్నెం లక్ష్మన్న, పాతకోట్ల అంబరీష, వేముల వీరన్న, పాశం విక్రమ్, బొమ్మోజీ సతీష్, మహమ్మద్ ఇమామ్, గుర్రాల శ్రీకాంత్, స్నేహకుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఐక్యత, మానవత్వానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

# మేడారం సమ్మక్క-సారక్క హుండీ లెక్కింపు ప్రారంభం

- లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..



వార్త మెయిన్ 7లో

## ఆత్మస్థైర్యమే ఆలంబనగా వైకల్యంను జయించి లక్ష్యం వైపు పయనిస్తున్న యువకుడు



.ఫిబ్రవరి 5 (జనం సాక్షి.). గోవింద రావు పేట గ్రామానికి చెం దిన రైతు కూలీలు దిండిగల లక్ష్మీ - సోమయ్యల కుమారుడు దిండిగల అనీల్ కుమార్ నిన్న రాత్రి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేసిన నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (జఉఅ -ఔఋ) జాతీయ స్థాయి ఫలితాలలో పొలిటికల్ సైన్స్ విభాగం లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (ఏఖీఈ) కు ఎంపికై నాడు... ఇతను ప్రస్తుతం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో అసిస్టెంట్ గ్రేడ్ -3 గా ఉద్యోగం చేస్తున్నాడు... గతంలో 2017 ఖీఖీః ణతీనీబీజూ ఆ , 2022 సింగరేణి జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్ -2, ఉద్యగాలు సాధించాడు.. 2024 ుఉఖూఅ నిర్వహించిన గ్రూప్ -4 ఉద్యోగానికి నియామక పత్ర పరిశీలనకు ఎంపికైనప్పటికీ హాజరుకాకుండా టీచింగ్ పై ఉన్న మక్కువతో పరిశోధన రంగం వైపు అడుగులు వేస్తున్నాడు.. ఇతని చిన్నతనం నుంచి విద్యాభ్యాసం ప్రభుత్వ బడులలోనే కొనసాగడం గమనార్హం... ( గోవిందరావుపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మరియు ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే కొనసాగించి బీటెక్ ప్రభుత్వ రీయింబర్స్ మెంట్ తో పూర్తి చేశాడు ప్రస్తుతం పీజీ ఓపెన్లో ఃఖీయాజ లో అభ్యసిస్తున్నాడు)

## తొర్రూరు మున్సిపాలిటీ 5 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 5వ వార్డులోని రాజీవ్ నగర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చాపాల బాపు రెడ్డి గెలుపు కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని వివరించి, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాపాల బాపు రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 5వ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, త్రాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 05వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5 ( జనం సాక్షి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అన్నారు. గురువారం మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని హరియ నాయక్ తండా శివారులో ఉపాధి హామీ పనులలో భాగంగా మొట్ల కుంట వద్ద కాలువల పనులను ప్రారంభించారు. గ్రామంలోని కూలీలు వేసవిలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత, వార్డు సభ్యులు తూటి రాణి చిన్న శ్రీను, బాదావత్ సురేష్, భూక్య నవీన్, కోరె మల్లయ్య, ఉపాధి హామీ టిఏ సురేందర్, మహిళలు గంట శశిరేఖ, కోరె ప్రమీల, బోనగాల రజిత, కోరె మహేశ్వరి, కాటి కవిత, గుమలాపురం చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల గురించి మాట్లాడే హక్కు ప్రవీణ్ కుమార్‌కు లేదు

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా వారం రోజున పట్టణంలోని 12వ వార్డు కోడెల మౌనిష దిలీప్, 21వ వార్డు అభ్యర్థి సూదమల్ల రమేష్ ల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఒక ప్రణాళిక వ్యవస్థతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు లేదని, దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినారు అని, దళితులకు మూడె కరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, దళితబంధు వంటి మోసపూరిత హామీలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పరకాల పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ది పర్సెంటేజీల పాలన

## పరకాలలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు పక్కా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమంటూ చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని, ఆ పార్టీది ప్రజాపాలన కాదని పర్సంటేజీలో పాలనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. గురువారం రోజున పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం, కార్నర్ మీటింగ్ లలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మున్సిపాలిటీ కోఆర్డినేటర్, వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను మోసపూరిత హామీలను వివరించి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. పరకాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనని, గడిచిన రెండేళ్లుగా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే పరకాల పట్టణానికి శని లా మారారని, ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా పోయలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. పట్టణంలో కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పారిశుధ్యం పై దృష్టి పెట్టె సమయం కూడా స్థానిక ఎమ్మెల్యేకు లేదని అన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలంటే పరకాల గడ్డపై గులాబీ జెండాను ఎగర వేయాలని బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బోగస్ కాంగ్రెస్ కు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటిల్లో విజయ స్కూల్ విద్యార్థుల సత్తా జిల్లా స్థాయికి ఎంపిక

**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి05,(జనంసాక్షి)** నిర్మల్ జిల్లా నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజయ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి పలువురు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ పోటీల్లోసిహెచ్ ప్రతిభ, బ్యాడ్మింటన్ సింగిల్స్ ఴ డబుల్స్‌లో బంగారు పతకం, సిహెచ్ అర్జున్, బ్యాడ్మింటన్ డబుల్స్ ఴ మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం, ఎండి రుమాన్ అలీ, 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, ఏ. నిహారిక, టి. శ్రీజ, ఖోఖోలో బంగారు పతకం, యస్. మణికృతిక్, జి. గౌతమ్, ఖోఖోలో సిల్వర్ మెడల్, యూ. వర్షిణి, ట్రై అథ్లాన్, అ విభాగంలో కంచు పతకం సాధించారు. ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన మూడవ దక్షిణ భారతదేశ కరాటే పోటీల్లో అండర్14 విభాగంలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని షిఫాన ఫయాజ్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గిరి ప్రసాద్, కృష్ణవేణి, శివకుమార్తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వ్యర్థాలను రోడ్లపై వేయకుండా నివారించాలి



**నేరడిగొండ ఫిబ్రవరి5(జనంసాక్షి):** చికెన్ మాంసము వ్యర్థాలను రోడ్లపై వేయరాదని నేరడిగొండ జీపీ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున నేరడిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయము లో ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చికెన్ సెంటర్ యజమానులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో వారు మాట్లాడుతూ చికెన్ మాంసము వ్యర్థాలను రోడ్డుపై వెయ్యకుండా నివారించవలెనని ,అదేవిధంగా వీధి కుక్కలకు మాంసం వ్యర్థాలను వెయ్యరాదని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి చికెన్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలి



**కురవి, ఫిబ్రవరి 05(జనం సాక్షి):** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ మిషన్ టెన్త్ క్లాస్ లో భాగంగా జడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాల 9,10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మహబూబాబాద్ మేనేజర్ శరత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యున్నతమైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ప్రథమం ర్యాంకుకు 5 లక్షల నగదు బహుమానం రెండవ ర్యాంకుకు మూడు లక్షల నగదు బహుమానం జిల్లా టాపర్ కు రెండు లక్షల నగదు బహుమానం నియోజకవర్గం ఒక లక్ష నగదు ఒక మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారికి పదివేల రూపాయల నగదు బహుమను అందించడం జరుగుతుందని విద్యార్థులు వీటిని సాధించేలా కృషి చేయాలని కోరటం జరిగింది. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి శ్రీరామ్ సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పడం జరిగింది. వార్షిక పరీక్షలు హాజరయ్య పదవ తరగతి విద్యార్థులందరికీ ఎగ్జామ్ కిట్స్ అంద చేస్తానని కూడా హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది ఒక మంచి చదవకాశమని చక్కటి ఫలితాలు సాధించి మంచి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలని అదేవిధంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న నగదు బహుమతి గెలుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వి.దామోదర్, మోహన్, రవికుమార్, కిషన్, సతీష్ ,కిరణ్ ,భవాని , ఓం ప్రకాష్ లు పాల్గొన్నారు.

## న్యాయ సంరక్షణ కేంద్రం ప్రారంభించిన న్యాయమూర్తి నిర్మల గీతాంబా



**వరంగల్ బ్యూరో ,ఫిబ్రవరి 05 (జనం సాక్షి)** పర్వతగిరి మండలం పెద్ద తండా గ్రామంలో గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం ను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "సమాజంలోని పేదలు మరియు వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి, న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్న రాజ్యాంగ ఆశయాన్ని గ్రామస్థాయికి తీసుకురావడమే ఈ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికీ సమాన న్యాయం కల్పించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. కానీ చాలా సార్లు పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు న్యాయ వ్యవస్థకు దూరంగా ఉండిపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికే జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోంది అని తెలిపారు. ప్రజలతో న్యాయ వ్యవస్థ నేరుగా మాట్లాడటం, కోర్టులు ప్రజల వద్దకు రావడమే ఈ కార్యక్రమం యొక్క సారాంశం అని అన్నారు. న్యాయంపై ఉన్న భయం, అపోహలు తొలగించి, ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలు తెలియజేయడమే న్యాయ సేవాధికార సంస్థల యొక్క లక్ష్యం అని తెలిపారు .ఈ గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సహాయం గురించి, కుటుంబ, భూ, కార్మిక, గృహ హింస, మహిళలు మరియు పిల్లల హక్కులపై మార్గదర్శకత్వం, లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వం వంటి సులభ పరిష్కార మార్గాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన గ్రామస్థాయిలోనే అందించబడతాయి అని వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిన్న సమస్యలు పెద్ద వివాదాలుగా మారకుండా ముందే పరిష్కారం పొందే అవకాశం లభిస్తుంది.లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ రవళిక ప్రతీ శనివారం ప్రజలకు న్యాయ సేవలను అందిస్తారని, న్యాయ సలహా మరియు నోటీసులు, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్‌లను రూపొందించడంలో సహాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉన్నత చదువుల కోసం బెజ్జం విన్యశ్రీకి లక్ష విరాళం



### అప్పరాజుపల్లి గ్రామ దాతల సహకారంతో

### బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం గ్రామస్తులు

**గూడూరు,ఫిబ్రవరి05(జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం అప్ప రాజుపల్లి గ్రామం బీదకుటుంబానికి చెందిన బెజ్జం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాగా వారి కుమార్తె విన్యశ్రీ ఉన్నత చదువుల కోసం ఇబ్బందులు పడుతున్నరాని గ్రామస్తులకు తెలియగానే ఉమ్మడి అప్పరాజుపల్లి గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు దాతలు ముందుకు వచ్చి విన్యశ్రీ కి ఆర్థిక సహాయం అందించాలనే తపనతో దాతలు ఒకరికొకరు సహకరించుకొని గ్రామ పెద్దలు, దాతల సమక్షంలో గురువారం వారి తల్లికి లక్ష రూపాయల చెక్కును అందించారు.భవిష్యత్తులో విన్యశ్రీ చదువు కోసం ఎంత ఖర్చయిన వెనకడబొమని,గ్రామ దాతలు,పెద్దలు,గ్రామస్తులు, విన్యశ్రీ కుటుంబానికి భరోసాను కల్పించారు.

### గ్రామ దాతలు మాట్లాడుతూ...

బెజ్జం లక్ష్మయ్య చిన్ననాటి నుండి గ్రామంలో అందరితో కలసి మెలసి ఆప్యాయతతో ఉండేవాడని,నేడు అయన లేకపోవటం చాలా బాధాకరమని,అయన మృతి చెందటం ఆకుటుంబానికి తీరని లోటని అన్నారు.ఈసందర్బంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా ఆర్థిక పరిస్థితులను అలోచించి మా కూతురు చదువు కోసం ముకమ్మడిగా గ్రామంలో ముందుకు వచ్చి మాకు ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ పెద్దలకు, దాతలకు, ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య చందర్,సన్నూరి శ్రీనివాస్, మెండ్రాతి సర్థార్,తవ్వల జయపాల్,మహమ్మద్ సల్మాన్,గాంధీ వెంకన్న,చిలుకూరి వెంకన్న,ఇస్లావత్ పాండ్య,వేముల రవీందర్,పట్టాభి మల్లేష్,పిట్టల మధు,మండల శ్రీను,గుగ్గిళ్ల విజయ్,మన్నెం లక్ష్మన్న,పాతకోట్ల అంబరీష,వేముల వీరన్న,పాశం విక్రమ్,బొమ్మోజీ సతీష్,మహమ్మద్ ఇమామ్,గుర్రాల శ్రీకాంత్,స్నేహకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్యాల్ తాండ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** మండల పరిధిలోని వడ్యాల్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి దివ్యలను గురువారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రాధా రాథోడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో తడి చెత్త, పొడి చెత్తను సమర్థవంతంగా వేరు చేసి నిర్వహించడం, నాణ్యమైన ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పోషకాహారం అందించే మొక్కలు, కూరగాయలను పెంచి వాటిని విద్యార్థుల ఆహార అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్ల ముద్రణ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి05, (జనం సాక్షి)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఆదర్శనగర్ లో గల విజయ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ లో, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఎటువంటి లోపాలు తలెత్తకూడదని పేర్కొన్నారు. అనధికార వ్యక్తులను ఎవరిని ముద్రణ కేంద్రంలోకి అనుమతించకూడదని చెప్పారు. ముద్రణ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలని వివరించారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విధులు కేటాయించిన సిబ్బంది, ముద్రణ తీరును మొత్తం క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జెడ్పీ సీఈవో శంకర్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### కొన్నే సర్పంచ్ కోడూరు స్వర్ణలత



**బచ్చన్నపేట జనవరి 5 ( జనం సాక్షి):** పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో పౌష్టిక ఆహారం అందించాలని మండలంలోని కొన్నే గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యంగా ఉండాలని మంచి రుచికరమైన ఆహారము అంగన్వాడీ నుంచి వచ్చే గుడ్లు పాలు తీసుకోవాలని పిల్లలకు కూడా సరైన సమయంలో ఆహారము గుడ్లు పాలు అందించాలని అంగన్వాడీ టీచర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ ఉషారాణి . భోగ విజయ .ఏఎన్ఎం ఆశా వర్కర్లు పిల్లల తల్లులు పాల్గొన్నారు

## కాకతీయుల నాటి నల్ల రాతి శిల్పాలు అద్భుతం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** బెంగళూరుకు చెందిన విదేశీలో స్థిరపడి మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం బెంగళూరుకు చెందినటువంటి వాళ్ళ స్నేహితులతో తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ ద్వారా గురువారం ఖిలా వరంగల్ నాటి శిల్పకళా సంపద ను నల్లరాతి శిల్పాలను వాటి గురించి వివరించుకుంటూ వాటి విశిష్టతను తెలుసుకున్నటువంటి వారందరూ కూడా ఎంతో సంబరపడ్డారు అందులో భాగంగానే ఖిలా వరంగల్ కోట అనగానే ఓరుగల్లు ఓరుగల్లు చరిత్ర ఎంత గొప్ప చారిత్రకమైనటువంటిదని తెలుసుకున్నటువంటి వాళ్ళు ఏకశిలా కొండను రాతికోటను మట్టి కోటను అద్భుతమైనటువంటి బావుల చరిత్రను స్వయంభు దేవాలయంలోని అనేకమైనటువంటి కళాఖండాలను కాకతీయ కళాక్షేత్రాల విశిష్టతను తెలుసుకుంటూ గైడ్ రవి యాదవ్ను ప్రశంసించారు. విదేశీయులైనటువంటి బెంగళూరులో స్థిరపడ్డ పర్యాటకులు వారందరికీ అనుమకొండలో ఉన్నటువంటి నాటి మొదటి రాజధానిలో సిద్దేశ్వర స్వామి దేవాలయం, రుద్రేశ్వర స్వామి ఆలయాల భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించి వాటి విశిష్టతను వివరించుకుంటూ అద్భుతంగా వారికి దర్శనం చేయించడం అయినది అని గైడ్ రవి యాదవ్ తెలిపాడు.

## అక్రమ కలప వినియోగం చట్టవిరుద్ధం



**నెరడిగొండ ఫిబ్రవరి5(జనంసాక్షి):**అటవీ ప్రాంతం నుండి సేకరించిన అక్రమ కలప ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని సిరిచేల్మ అటవీ క్షేత్ర అధికారి నాగవత్ స్వామి అన్నారు. గురువారం రోజున మండలంలోని పిప్రా కుమారి గ్రామంలో అటవీశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్,అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ్ బుస రెడ్డి ఆదేశాలా మేరకు ఆయా గ్రామకార్పెంటరర్ లు అటవీ నుండి సేకరించిన అక్రమ కలప ఎట్టి పరిస్థితిలో ఉపయోగించ కూడదని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కు ఉపయోగించే కలప ను అటవీశాఖ అనుమతి లేనిది ఉపయోగించకూడదని, కలప ఉపయోగిస్తునట్టు తనిఖీలో తెలీతే,అటవీ చట్ట ప్రకారం కలప కోత మెషిన్ తక్షణమే జప్తు చేయటం జరుగుతుందని. కావున అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరిస్తూ అటవీ శాఖ గుర్తింపు పొందిన కలప డిపో ద్వారా పొందిన కలప మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అర్ ఓ లఖాన్ సింగ్ బిట్ ఆఫీసర్ సచిన్ జాదవ్ బేస్ క్యాంపు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో నాణ్యత తనిఖీ

**ముధోల్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో గురువారం తనిఖీ చేశారు. హౌసింగ్ డీఈ దయానంద్, ఏఈ మనోజ్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించారు. సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ఈ పరిశీలనలో అధికారులు గోడల నిర్మాణం, సిమెంట్ వినియోగంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పడేదల సొంతింటి కలను నెరవేర్చే గొప్ప పథకమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కొట్టయ్య, నాయకులు ముత్యం, వార్డ్ సభ్యులు, పాల్గొన్నారు.



## సమ్మెను విజయవంతం చేయాలి




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సింగరేణి కార్మిక జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఎలాంటి స్వేచ్ఛ లేకుండా,పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా 29 చట్టాలను నాలుగు కోడ్స్ గా చేశారని ఆరోపించారు. పేమెంట్ ఆఫ్ యాక్ట్ కూడా లేకుండా పోయే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయని అన్నారు. సమ్మెలో బిఎంఎస్,హెచ్ఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, కార్మికులు విధులను బహిష్కరించి రాస్తారోకలు,ధర్నాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి బాజీ సైదా,డిప్యూటీ కార్యదర్శి వీరభద్రయ్య,ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు,ఏనుగు రవీందర్ రెడ్డి,సీఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, టీజీబీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి,జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



**ముధోల్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** మండల కేంద్రమైన ముధోల్ లోని బాలుర గురుకుల సంక్షేమ పాఠశాలలో సీఎం కప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న నియోజకవర్గ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. దీంతో ఈనెల 8వ తేదీ నుండి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే సీఎం కప్ పోటీల్లో కబడ్డీ ,బ్యాడ్మింటన్, ఖోఖో,ఫుట్ బాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఎంపీడీవో లవ కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఈవో రమణ రెడ్డి, ఎంపీవో చంద్రశేఖర్,గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ వెంకటేష్, పీఈటి మచ్చగిరి శ్రీనివాస్, ఆయ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**చిట్యాల, ఫిబ్రవరి 05(జనంసాక్షి)** : ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను గురువారం మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన బానోతు మంగ్త నాయక్, కటకం లలిత, గుంటూరు పల్లి నిమ్మగడ్డ కార్తిక్ కుటు ంబాలను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు, సీనియర్ నాయకులు కూర మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి తిరు పతి, అప్పారావు, భూక్య మోహన్ నాయక్, పిల్లల సదయ్య, భూక్య సమ్మయ్య, లౌద్య రాకేష్ నాయక్, సురేందర్, శీలావత్ రాజు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించిన ఉపసర్పంచ్



**మల్హర్,ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని ఒకటవ వార్డుల్లో నెలకొన్న మంచి నీటి సమస్యను కొయ్యురు సర్పంచ్,ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ గురువారం పరిష్కారించారు. ఒకటవ వార్డు లో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ సర్పంచ్ దృష్టి కి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మధుసూదన్, శేషి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ముష్కే వెంకటేష్ (45) అనే కానిస్టేబుల్ గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న ఆయన హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. వెంకటేష్ బెల్లంపల్లి తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్లో కోర్ట్ కానిస్టేబుల్గా పనిచేసి, ప్రస్తుతం మాదారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వెంకటేష్ మృతికి తోటి కానిస్టేబుళ్లు సంతాపం ప్రకటించి, సానుభూతి వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి భీమా చెక్ అందజేసిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** ఓమన్ దేశంలో మృతి చెందిన జిల్లాకు చెందిన బాధితుడి కుటుంబానికి భీమా చెక్కు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో బాధితుడి కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ నేతకానివాడకు చెందిన దుర్గం మల్లేష్ ఓమన్ దేశంలో మృతి చెందగా బాధితుడి భార్య దుర్గం గంగరాజు కు 23 లక్షల 19 వేల 647 రూపాయల బీమా చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై ప్లాస్టిక్ క్రేట్స్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** రైతులకు రాయితీపై ప్లాస్టిక్ క్రేట్స్ అందిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన అధికారి అనిత తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా కూరగాయలు పండించే రైతులకు రవాణా కోసం 50 శాతం సబ్సిడీపై ప్లాస్టిక్ అందిస్తున్నామని వివరించారు. ఒక రైతుకు 40 ప్లాస్టిక్ క్రేట్స్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఒక ప్లాస్టిక్ క్రేట్ ధర 337 రూపాయలు కాగా రైతులకు 50 శాతం సబ్సిడీతో 168.50కే అందిస్తామని అన్నారు. 40 ప్లాస్టిక్ క్రేట్స్ కు 6740 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ఉద్యానవన అధికారి సుప్రజ 8977713955ను సంప్రదించాలన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి




కేయూ పాలకమండలి మాజీ సభ్యుడు వి. సత్యనారాయణ గౌడ్

**సారంగాపూర్,ఫిబ్రవరి5(జనం సాక్షి**ఉన్నత చదువులతో పాటు నైతిక విలువలు పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి మాజీ సభ్యుడు, కళాశాల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్, విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం బైంసా పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దృఢ సంకల్పంతో, అంకితభావంతో, లక్ష్యం సాధించే దిశగా చదువు పైన దృష్టి కేంద్రీకరించి ఉత్తవ ంమార్కులు సాధించాలన్నారు. ఇంటర్మీడియట్ ఉన్నత శిఖరాలకు ఎదగడానికి పునాది లాంటిదని ఈ మెట్టును అధిగమించి భవిష్యత్తుకు ఉన్నతమైన చదువుకు మార్గం సుగమం చేసుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయకేతనం ఎగురవేయడానికి వార్తాపత్రికలు,జనరల్ నాలెడ్జ్ , ఇంగ్లీష్ పై పట్టుసాధించాలని సూచించారు. తల్లిదండ్రులు ఫీజులు చెల్లించి ఉన్నత చదువులు చదవాలని మీకోసం ఎంతో కష్టపడుతున్నారని,మీరు ఉన్నత స్థితికి చేరుకోవాలని వారు కంటున్న కలలను నిజం చేయడానికి, వారి కష్టానికి ప్రతిఫలాన్ని మీరు వారికి బహుమతిగా అభివృద్ధిలోకి రావాలని అన్నారు. దురల వాట్లకు దూరంగా ఉండాలని,దేశభక్తిని పెంపొందించుకొని, క్రమశిక్షణతో సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మీ ఉన్నత స్థితి మీకు, మీ కుటుంబానికి, సమాజానికి మేలుకొలుపు కావాలని ఉద్బోధించారు. ఈనెల 25 నుంచి జరిగే వార్షిక పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, మోటివేషన్ స్పీకర్ లక్ష్మణ్,ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు భూషణ్ పాండే,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, పండరి, డాక్టర్ విజయనందు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 5, (జనంసాక్షి)**మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు తో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రామాల భూములు ప్రభావి తమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులుపాల్గొన్నారు



# పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి ఏప్డిఓ నాగినిభాను

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి05,(జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులు మన జీవనాధారమని ఎఫ్ డి ఓ నాగిని భాను పేర్కొన్నారు.గురువారం మామడ మండల కేంద్రంలో విద్యార్థుల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రారంభించిన వనదర్శిని కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అడవులను ప్రత్యక్షంగా సందర్శించి, చెట్ల ప్రాముఖ్యత, వన్యప్రాణుల జీవనం, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలను సమగ్రంగా తెలుసుకుంటున్నారు. అడవులు తగ్గితే వర్షాలు తగ్గి, వ్యవసాయం నష్టపోతుందని, తద్వారా మానవ జీవనం ప్రమాదంలో పడుతుందని తెలిపారు.అడవుల సంరక్షణ కేవలం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు చెట్టు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని ఆదా చేయడం ద్వారా పర్యావరణ రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



అనంతరం విద్యార్థులకు పర్యావరణం పై వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో దిమ్మదుర్తి ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రావ్, ఎఫ్ ఎస్ ఓలు శ్రీనివాస్, అన్నపూర్ణ, జాఫర్, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు మైస అరవింద్, విద్యార్థులు

# అధికార దాహం తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదు

## ఎన్నికల కోసమే శిలాఫలకాలు

**రామకృష్ణా పూర్, ఫిబ్రవరి 05(జనంసాక్షి):**మున్సిపల్ ఎన్నికల కోసమే హడావుడిగా అభివృద్ధి పేరిట క్యాతనపల్లి మున్సిపాలిటీలో మంత్రి వివేక్ శిలాఫలకాలను ప్రారంభించారని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలో భాగంగా రామాలయం చౌరస్తా, బిజోన్ సెంటర్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సభా సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయాలేని మంత్రి వివేక్ రానున్న రెండు సంవత్సరాల కాలంలో చేసేది కూడా ఏమి లేదని, స్వంత ఆస్తులను కాపాడుకోవాలని మంత్రి పదవిని కొని తెచ్చుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ పెళ్ళికి తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, మహిళలకు 2500 రూపాయలు, వడ్డీలేని రుణాలు, రుణమాఫీ ఇలా ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని, ప్రజలు ఆలోచించి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అధికారమే తప్ప అభివృద్ధిపై ధ్యాస లేని మంత్రి వివేక్ కు ఈ మున్సిపల్ ఎన్నికలు గుణపాఠం కావాలని, తమ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పల్లె భూమేష్, నాయకులు రాజరమేష్, కంభగోని సుదర్శన్ గౌడ్, కలవేన శంకర్, అక్బర్ అలీ, మేడిపల్లి సంపత్ , ఇరు పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.




# డా. ఎస్. రమాదేవికి అంతర్జాతీయ డాక్టరేట్ గౌరవం




**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 5(జనంసాక్షి):**వరంగల్ జిల్లా, రంగంపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది మరియు సామాజిక సేవా రంగ ప్రముఖురాలు డా. ఎస్. రమాదేవి. ఎంబీఏ,,ఎల్.ఎల్.బి, ఎల్ ఎల్ ఎం మానవ హక్కుల పరిరక్షణ మరియు సామాజిక సేవల రంగాలలో ఆమె చేసిన విశిష్టమైన, సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేయబడింది. ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ న్యూఢిల్లీలో నిర్వహించిన ఘన కార్యక్రమంలో అందజేసింది. భారత ప్రభుత్వం తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించారు.సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యుదయం, సమాజంలో అవగాహన కల్పన దిశగా డా. రమాదేవి చేసినకృషిని గుర్తించి ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కమిషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా డా. ఎస్. రమాదేవి మాట్లాడుతూ.. తనకు లభించిన ఈ గౌరవాన్ని సమాజ హితం కోసం అంకితభావంతో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఆమెకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు వరంగల్ జిల్లా ప్రతిష్ఠను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచిందని పలువురు అభినందనలు తెలిపారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో పోలింగ్ స్టేషన్ల పరిశీలన

## ఎన్నికలు సజావుగా జరగాలి

## సీపీ అంబర్ కిషోర్ ఝా(ఐపీఎస్,డీఐజీ)

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 05ఫిబ్రవరి):**క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 11న జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్, డీఐజీ) రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, ప్రతి ఓటరు నిర్భయంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్ఠమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్‌కు సీపీ సూచించారు.ఈ పరిశీలన లో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ రమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు.



# జాగృతి ఫౌండేషన్ ద్వారా సైబర్ మోసాల పట్ల కళాజాత ప్రదర్శన

**(జనం సాక్షి.) 05.02.26.గోవిందరావుపేట** మండలంలో పసర గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంగణంలో గురువారం ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కొరకై నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా వీర్నాలకృష్ణ బృందం ఆన్లైన్ మోసాలు పట్ల అవగాహన కల్పించారు. మీకు లాటరీ తగిలిందని మీ ఏటీఎం కార్డు కొత్తగా వచ్చిందని మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎకౌంటు నెంబర్ చెప్పమని ఫోన్ చేస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తద్వారా మన అకౌంట్లో సొమ్ము కాజేసే అవకాశం ఉందని సైబర్ మోసాలు అరికట్టే విధంగా ప్రజల్లో అవగాహన పెంపొందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టి జి బి మేనేజర్ కె .సతీష్, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ అకౌంటెంట్ నవీన్ క్యాషియర్ మహేందర్ బ్యాంకు మిత్ర సామా కవిత అటెండర్ స్వామి మరియు కళాకారులు పాల్గొన్నారు



# జన నేతకు కన్నీటి వీడ్కోలు

మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి అంతిమ యాత్ర



**మల్హార్, ఫిబ్రవరి05 (జనంసాక్షి):** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్ర గురువారం మంథని పట్టణం నుండి ముత్తారం మండలం లోని సీతంపేటలో ఉన్న తన ఫాం హౌస్ వరకు కొనసాగగా ఈ అంతిమ యాత్రలో మల్హార్ రావు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ బండి రాజయ్య, తెలంగాణ ఉద్యమ కారులు ముడితనపెల్లి ప్రభాకర్, షేక్ చాంద్ పాష, చొప్పరి రాజు, మీనుగు నాగేష్, తోకల గణేష్ తదితరులు మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి జోహార్లు తెలిపుతూ పాడె మోసి తుది విడ్కోలు పలికారు. నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థానికి నిలువుటద్దం చందుపట్ల రాంరెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే పదవికి, శాసనసభకే వన్నెతెచ్చిన ప్రజా నాయకుడు రామ్ రెడ్డి అని నిస్వార్థంగా ఎలాంటి అవినీతికి, అక్రమాలకు చోటు లేకుండా పదవీ బాధ్యతలు నిర్వహించి నిరంతరం ప్రజల కోసం, రైతు సమస్యల పరిష్కారం కోసం, విద్యుత్, సాగునీరు త్రాగునీరు కోసం, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషిచేసి మంథని నియోజకవర్గంలో ప్రజల మనిషిగా పేరుందారని కొనియాడుతూ ఘన నివాళులర్పించారు. స్వర్గీయ రాంరెడ్డి సార్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధి చెందాలి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభమైందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధి చెందాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘన్పూర్ లోని 10, 11 వార్డుల లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగాపలకరిస్తూ ప్రచారాన్ని ఉత్సా హంగా కొనసాగించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్‌కు మున్సి పాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభ మైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజ లందరిపై ఉందని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికైన తరువాతనే స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీసాధ్యమైందని గుర్తుచేశారు.మున్సి పాలిటీ ఏర్పడిన వెంటనే 50కోట్ల నిధులు తీసుకొ చ్చి అభివృద్ధిపనులు ప్రారంభించారని తెలిపారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల విషయంలోప్రజలను మోసంచేసిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆరోపించారు. గత పాలకులు అవినీతి, ఆక్రమణలు, బెదిరింపు లు, భూకబ్జాలతో పాలన సాగించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపా రు. రైతులు, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, పేద, మధ్యతరగతి కుటుంబాలనుంచి వచ్చిన అభ్యర్థులని చెప్పారు. వారిని గెలిపిస్తే మరింత వేగంగా అభివృద్ధిజరుగుతుందని స్పష్టం చేశారు. ఓటును ఆయుధంగాచేసుకుని ఈమున్సిపల్ ఎన్నికల్లో18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజ యం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్య క్రమంలో స్టేషన్ఘన్పూర్ లోని 10వ వార్డు అభ్యర్థి తోకల అనూష,11వ వార్డు అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య- శిరీష్ రెడ్డి, మత్స్య సొసైటీ జిల్లా చైర్మన్ నీల రాజు, నాయకులు శివకుమార్, గుడి వంశీధర్ రెడ్డి, అంబటి కిషన్ రాజ్, గోనెల ఎల్లయ్య, గోనెల రాజయ్య, ఎండి యాకూబ్ పాషా, నీల వెంకటేశ్వర్లు, చిరంజీవి,రాములు, తోకల సమ్మయ్య , నీల నరసింహులు, గోనెల రాజు, నీల శ్రీధర్, గాండ్ల రాజు, రఘు, యాదగిరి, సాంబరాజు వార్డు అబ్జర్వర్లు ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌తో క్రీడా ప్రతిభను ప్రదర్శించే అవకాశం

**- అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**



**పాలకుర్తి, ఫిబ్రవరి 05(జనంసాక్షి):** ఔత్సాహిక క్రీడాకారులు సీఎం కప్ ద్వారా తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని కార్మెల్ ప్రైవేటు పాఠశాలలో సీఎం కప్ క్రీడలను అదుపు కలెక్టర్ బెన్ షాలోమ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రీడల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని కోరారు. ఈ నెల 22 నుంచి 27 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరామ్, ఎంపీడీవో వేదవతి, తహసీల్దార్ సరస్వతీ, సీఐ జానకీరాంరెడ్డి, సర్పంచు కమ్మగాని విజయ, ఎస్సై పవన్ కుమార్, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పీడీలు మామిండ్ల సోంమల్లు, అశోక్, యాదగిరి, పీఈటీలు శ్రీనివాస్, ఉప సర్పంచు గాదపాక కిరణ్ పాల్గొన్నారు.

# కేసు నమోదు చేసిన దామెర ఎస్సై కొంక అశోక్



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :**దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన బొల్లం బుచ్చి మల్లయ్య తండ్రి సమ్మయ్య, వ:58 సం, మున్నూరు కాపు, వ్యవసాయం అను అతను తన ఎడ్లను కొట్టుకొని పొలం దున్నటానికి కూలికి వెళ్లి పని అనంతరం గ్రామ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఎడ్లను కడుగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎద్దుతో సహా అట్టి వ్యక్తి కూడా కెనాల్ కాలువలో పడగా కాలువలో నీటి ప్రవాహం తగ్గిన అనంతరం గురువారం తెల్లవారుజామున బుచ్చి మల్లయ్య మరణించి కనిపించినాడు. మృతుడి భార్య అయిన బొల్లం మల్లికాంబ మరియు వారి కుటుంబ సభ్యులు వారి ఇంటి వద్ద దుఃఖ సముద్రంలో ఉండగా సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి శవ పంచనామా జరిపించి దర్యాప్తు చేస్తున్నారు. సెల్యూట్ పోలీస్ అంటూ దామెర ఎస్సై కుంక అశోక్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

# నిర్మల్ జిల్లా నూతన ల్యాబ్ టెక్నీషియన్ కమిటీ ఎన్నిక



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి05,(జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ నూతన జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి స్టేట్ కమిటీ ప్రెసిడెంట్ నిజముద్దీన్, ఆదిలాబాద్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శి అన్సారీ, శ్రీనివాస్ ఎం. హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాబోయే కాలంలో జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.జిల్లా అధ్యక్షులుగా జాన్ అనిల్, ప్రధాన కార్యదర్శిగా ఎవలే మాధవ్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్‌ఏ. లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు: జి. మహేష్, శ్రీమతి శోభ,లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# ఉరేసుకుని యువకుడు మృతి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గురువారం విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొత్తపల్లి కుమార్ (36) అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధితుడి తల్లి కొత్తపల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు,కుమారస్వామి కొంతకాలంగా అనారో గ్య సమస్యలతో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్యం మెరుగుపడ కపోవ డంతో మానసికంగా కుంగిపోయిన అతను, గురువారం తమ వ్యవసా య భూమిలో ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎం.రాజు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్సై తెలిపారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

- కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం



**మంగపేట, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం నిరుపేద ఆడపడుచులకు ఒక వరం లాంటిదని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ అధ్యక్షతన పంపిణీ చేశారు. అనంతరం ములుగు ఏఎంసి చైర్మన్ రేగ కళ్యాణి హాజరై 48 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించుటకు కృషి చేస్తుందన్నారు. పేద కుటుంబాలు తమ కుమార్తెలకు వివాహం చేసే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ప్రభుత్వం తన వంతుగా రూ. 1.00116 లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక తాసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ ఎస్టీలకు 15, ఎస్సీలకు 4, బీసీలకు 25, మైనార్టీలకు 4, మొత్తం 48 చెక్కులను రూ 4805568లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నేదునూరి చేరాలు, డిప్యూటీ తాహాసిల్దార్ నాగ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, ఏసుపాదం, తోపాటు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు జిపిఓలు పాల్గొన్నారు.

# కొమ్మలమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**కొత్తగూడ (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచ గూడెం గ్రామంలో వెలిసినటువంటి వాసం,ఆలూరి, యాలం గిరిజన ఆరాధ్య దైవమైన కొమ్మలమ్మ గుడికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క అనంతరం మాట్లాడుతూ త్వరితగతిగా గుడి పూర్తి చేయాలని భక్తులకు నీటి సౌకర్యం కోసం బోరు వేయడం జరిగిందని విద్యుత్ సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసం సమ్మయ్య,గ్రామ సర్పంచ్ వాసం నర్సక్క లక్ష్మీ నర్స్, కొమ్మలమ్మ ఉద్యోగ సంఘం,పాపయ్య టీచర్ ,సమ్మయ్య, సారంగపాణి, కుమారస్వామి, మొగిలి, జనార్దన్ రెడ్డి, నారాయణ రెడ్డి, రూప్ సింగ్, రణధీర్, ఐలయ్య, యాకయ్య,స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధి చెందాలి





**స్టేషన్ ఘన్ పూర్, (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభమైందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధి చెందాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం చాగల్ పరిధిలోని 6,7,8,9 వార్డులలో, స్టేషన్ఘన్పూర్ లోని స్టేషన్ ఘన్పూర్ లోని 10, 11 వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రతి కుటుం బాన్ని ఆప్యాయంగాపలకరిస్తూ ప్రచారాన్నిఉత్సా హంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్‌కు మున్సి పాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభ మైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజ లందరిపై ఉందని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికైన తరువాతనే స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలి టీసాధ్యమైందని గుర్తుచేశారు. మున్సి పాలిటీ ఏర్పడిన వెంటనే 50కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధిపనులు ప్రారంభించారని తెలిపారు. 50 కోట్ల నిధులు అవినీతిపరుల చేతుల్లో ఉండాలా, లేక అభివృద్ధిచేసే నాయకులచేతుల్లో ఉండాలా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల విషయంలోప్రజలను మోసంచేసిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆరోపించారు. గత పాలకులు అవినీతి, ఆక్రమణలు, బెదిరింపులు, భూకబ్జాలతో పాలన సాగించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపా రు. రైతులు, మహిళలు, కార్మికులు, పేద వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులకు స్థానిక సమస్య లపై పూర్తి అవగాహన ఉందని, పేద, మధ్యతరగ తి కుటుంబాలనుంచి వచ్చిన అభ్యర్థులని చెప్పారు. వారిని గెలిపిస్తే మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఓటును ఆయుధంగాచేసుకుని ఈమున్సిపల్ ఎన్నికల్లో18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజ యం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు అభ్యర్థి కనకం రమేష్, 7వ వార్డు అభ్యర్థి అన్నెపు సుమలత కుమార్, 8వ వార్డు అభ్యర్థి చాతరబో యిన సత్యనారాయణ, 9వ వార్డు అభ్యర్థి సౌదర పల్లి సంపత్ రాజ్, స్టేషన్ఘన్పూర్ లోని 10వ వార్డు అభ్యర్థి తోకల అనూష,11వ వార్డు అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లావ ణ్య-శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, పోగుల సారంగపాణి, రాఘవరెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జరి రాజు, భాస్కర్, వెంకట స్వామి, భాస్కుల సమ్మయ్య, తోకల సమ్మయ్య , కిషన్ రాజ్, నీల నరసింహులు, వార్డు అబ్జర్వర్లు ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఉచ్చు కేసులో నలుగురికి జైలు శిక్ష

**చింతలమానెపల్లి, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** అటవీ జంతువుల వేట కోసం అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటనలో నలుగురు నిందితులకు జిల్లా కోర్టు కఠిన శిక్ష విధించింది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం 2018 సెప్టెంబర్ 15న మండలంలోని రవీంద్రనగర్ గ్రామానికి చెందిన శ్రీరాం మండల్, రూప్ కుమార్ మండల్, రామ్ మండల్, కినా మండల్ కలిసి అటవీ జంతువులను వేటాడేందుకు 11కేవీ విద్యుత్ లైన్ నుంచి అక్రమంగా కనెక్షన్ తీసుకొని నేలపై విద్యుత్ తీగలను అమర్చారు. అదే గ్రామానికి చెందిన సుకుమార్ రాయ్ అనే వ్యక్తి అనుకోకుండా ఆ విద్యుత్ తీగలను తాకడంతో విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందాడు. ఈ విషయంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం వి రమేష్ నేరం నిరూపితం కావడంతో నలుగురు నిందితులకు 7ఏళ్ల జైలు శిక్షతో పాటు, రూ.30 వేలు జరిమాన విధిస్తూ తీర్పునిచ్చింది. దీంతో ఈ కేసులో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ నితిన్ పంత్ అభినందించారు.

## రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం రోజున ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల పాఠశాలలు మరింత అభివృద్ధి చెందేలా కృషి : ఆడే గజేందర్



**నేరడిగొండ ఫిబ్రవరి5(జనంసాక్షి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీలోని శంకరాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డితో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలలు మరింత అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం, సీనియర్ నాయకులు కమల్ సింగ్ గ్రామస్తులు ఉన్నారు.

## గాయపడిన మిత్రుడికి స్నేహితుల అండ

### రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేత

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5(జనంసాక్షి):** ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన చెన్నారావుపేట గ్రామానికి చెందిన రాధారపు గణేష్ కుమార్ కు తన స్నేహితులు రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అతనితో 10వ తరగతి చదివిన స్నేహితులు సురేష్, రాజ్ కుమార్, మణిదీప్, సిద్ధు, కిరణ్, గౌస్ పాషా, గణేష్ లు కలిసి రూ.15 వేల నగదును అందజేశారు. స్నేహితులు చూపిన మానవత్వానికి కుటుంబ సభ్యులు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కోర్టు ముందు రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. న్యాయవాది స్వప్న హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్, న్యాయవాదులు జుబేర్, నల్లుల సంగీత, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సిపి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. బెల్లంపల్లి పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన వార్డు నెంబర్ 2, 14, 15, 16 లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ బ్రాంచ్ స్కూల్ బజార్ ఏరియా లోని ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ రూమ్స్ ను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, వన్ టౌన్ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**ముధోల్, ఫిబ్రవరి05 (జనంసాక్షి):** మండల కేంద్రమైన ముధోల్ మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని గురువారం నియోజకవర్గ మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భాస్కరోల్ల లవన్, ఉపాధ్యక్షులుగా సంగోల్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గోసుల రాజు, కోశాధికారిగా ఆనందులోల్ల రాజు, సహ కార్యదర్శిగా గంగాధరోల్ల విలాస్, సలహాదారులుగా కే .గంగాధర్, రేకు లపల్లి రాజన్న, అయిటోల్ల సాయి నాథ్, ఈడపోల్ల పండరి, సంగొల్ల శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. దీంతో నూతనంగా ఎన్ను కున్న సభ్యులు మాట్లాడుతూ.. సంఘం ఐక్యత, సంఘఅభివృద్ధి, కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శ న్, విశ్రాంత ఉపాధ్యాయులు శంక ర్, మండల మున్నూరుకాపు అధ్య క్షులు గడ్డం సుభాష్, యువ నాయ కులు తాటివార్ రమేష్, మున్నూరు కాపుకుల సోదరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత వైద్య శిబిరం




**బాసర, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** బాసర మండల కేంద్రంలోని ఓని గ్రామంలో గురువారం జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బలిక్ అహ్మద్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జగదీష్ పటేల్ మాట్లాడుతూ ఇట్టి ఉచిత శిబిరంలో గ్రామస్తులు తమ పశువులకు ఉచితంగా చికిత్స నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ప్రాంతీయ పశు వైద్యాధికారి ఏడి డాక్టర్ సురేష్, బాసర మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్, డాక్టర్ విట్టల్, డాక్టర్ రవీందర్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం గణేష్, శివకుమార్, ఓఎస్ వినాయకరావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దృశ్య-శ్రవణ పద్ధతుల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభం

- అదానీ గ్రూప్ వారి (సిఎస్ఆర్) కార్యక్రమం కింద స్మార్ట్ టీవీ పంపిణీ
- డిజిటల్ విద్యాభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ టీవీ పంపిణీ






**ములుగు బ్యూరో,ఫిబ్రవరి05(జనం సాక్షి):** ములుగు జిల్లా పరిధిలోని ఎంపియుపిఎస్ గౌస్పల్లి పాఠశాలలో గురువారం రోజున అదానీ గ్రూప్ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం కింద డిజిటల్ విద్యాభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ టీవీ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)సంపత్ రావు హాజరై డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతికత విద్య అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. దృశ్య-శ్రవణ పద్ధతుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు, ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ వనరుల వినియోగం ద్వారా విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. తర్వాత జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ములుగు జిల్లాలో విద్యార్థుల ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల అభివృద్ధికి అమలవుతున్న ఐఅంప్లు దిశ ఫౌండేషన్ అండ్ ఈఎల్ఎఫ్ వారి "లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ ఇన్ 90 డేస్" కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడంలో స్మార్ట్ టీవీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గత సంవత్సరం 8 పాఠశాలలకు కలెక్టర్ ఆదేశానుసారం అదానీ గ్రూప్ వారు స్మార్ట్ టీవీలను అందచేశారని,వాటిని ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ డిజిటల్ విద్య ను అందిస్తున్నారని తెలియచేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సహకారం అందించిన అదానీ గ్రూప్ ప్రతినిధులకు మరియు ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కి సమ్మయ్య,అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రశాంత్,శివ ప్రసాద్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కరెంటు పనులు ప్రారంభించిన విద్యుత్ శాఖ అధికారులు

- పనులను పర్యవేక్షించిన నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

**నెక్కొండ, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ రోడ్ లో మరియు సూర్య టాకీస్ నుండి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు నూతనంగా 9 మీటర్ల పొడవైన సుమారు 23 మిడిల్ పోల్సును విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. దీంతోపాటు నెక్కొండ హై స్కూల్ దగ్గర కరెంటు అంతరాయాలను తొలగించడం కోసం నూతనంగా డీటీఆర్ ను ఏర్పాటు చేశారు. 11వ వార్డులో మూడు వరుసలా కరెంటు తీగలను మార్చి 5 వరుసలతో కూడుకున్న కరెంటు వైర్లను అమర్చారు. పనులను నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, విద్యుత్ శాఖ డీఈ తిరుపతి, ఏ డీ ఈ శ్రీధర్, ఏ ఈ చిరంజీవి, పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మరియు డి ఈ తిరుపతి, మాట్లాడుతూ గతంలో నెక్కొండలో ఉన్న కరెంటు సమస్యలను గుర్తించి త్వరలోనే ఇబ్బందులను తొలగిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గత రెండు, మూడు రోజుల నుంచి అన్ని రకాలైన విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసం తగిన చర్యలను చేపట్టడం జరిగిందని, కరెంటు పనులు జరిగే సందర్భంలో గ్రామంలో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని, నెక్కొండ గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి సదానందం, వార్డు సభ్యులు రామరపు శిరీష రాము, ముద్రబోయిన శ్రీకాంత్, యాట శ్రావణి వినీత్, రావుల మధుకర్ రెడ్డి, మరియు చల్ల పాపిరెడ్డి, తాళ్లపల్లి భాస్కర్, పొట్లపల్లి వీరస్వామి, గట్ల వరుణ్, మూసిన సారయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు చట్టాల అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

- ఏవో శ్రీనివాసరెడ్డి

**చిట్యాల, ఫిబ్రవరి 05(జనం సాక్షి):** రైతు చట్టాలు, సంక్షేమ పథకాల అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఏవో శ్రీనివాసరెడ్డి, చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మి అంతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉదయం ఎనిమిది గంటలకు రైతు వేదికలో న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో రైతుల ప్రయోజనం కోసం రైతు చట్టాలు, సంక్షేమ పథకాలు మొదలైన వాటిపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతిపాదించిందని, ఇట్టి కార్యక్రమంలో జిల్లా జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

## షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత టీమ్ మెంబర్ బొల్లు పవన్ యాదవ్ కు ఘన స్వాగతం

**తొర్రూరు, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ పోటీలో విజయంతో సొంతగడ్డకు వచ్చిన క్రీడాకారుడు తొర్రూర్ యాదవ ముద్దుబిడ్డ బొల్లు పవన్ యాదవ్ ని ఘనంగా శాలువతో సత్కరించి గజమాలతో స్వాగతం పలికిన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత శ్రీ బొల్లు పవన్ యాదవ్ ని స్వాగతించి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం యావత్ తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు ఇదే స్ఫూర్తితో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, పెద్దగాని సోమయ్య ,కొలుపుల శంకర్, బసనబోయిన ఐలమ్మ యాదవ్, ముద్దసాని సురేష్ ,రాజేష్ యాదవ్, కొలుపుల రామచందర్



యాదవ్, బొల్లు మురళి యాదవ్, యర్రం రాజు యాదవ్, డేగ ఉదయ్ కుమార్ యాదవ్, మధుగాని కుమార్ యాదవ్, మచ్చ దేవేందర్, మందపురి శ్రీధర్, మర్క రమేష్ బానోత్ సోమన్న, ఎండి బషీర్,పెద్ద సంఖ్యలో తొర్రూరు ప్రజలు, తొర్రూరు యాదవ మిత్రులు, క్రీడాభిమానులు ,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జావలింగ్ త్రో క్రీడా పోటీలకు ఎన్నిక

**ఖానాపూర్ రూరల్ 5 ఫిబ్రవరి (జనం సాక్షి):** నియోజకవర్గ స్థాయి లో గురువారం నిర్వహించిన సి ఎమ్ కప్ క్రీడా పోటీల్లో జావలింగ్ త్రో విభాగంలో ఖానాపూర్ కు చెందిన హోలీ ఫెయిత్ హై స్కూల్ విద్యార్థి సుధీర్ సిల్వర్ మెడల్ అందుకున్నాడు. ఈ సందర్భంగా నిర్మల్ లో జరిగే జిల్లా స్థాయి జావలింగ్ త్రో క్రీడా పోటీలకు ఎన్నికైన సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శరణ్య, ప్రిన్సిపల్ అకిల్ గౌడ్ సుధీర్ ను అభినందించారు. అలాగే జిల్లా స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరచాలని అభినందిస్తూ పాఠశాల అధ్యాపక బృందం కోరారు.

## ఆక్సిజన్, సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడేందుకు చివరి వరకు ప్రయత్నించిన 108 సిబ్బంది



**నర్సంపేట ఫిబ్రవరి 5 ( జనం సాక్షి) :** రోగికి అవసరమైన ఆక్సిజన్ సౌకర్యం పూర్తిగా అందుబాటులో ఉందని, పరిస్థితి విషమించిన వెంటనే 108 సిబ్బంది సిపిఆర్ చేస్తూ ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం ప్రయత్నం చేశారని ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ గురువారం తెలిపారు బాధితుడు ఇప్పటికే హార్ట్ పేషెంట్ కావడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారిందని పేర్కొన్నారు. అయినప్పటికీ, 108 ఎమర్జెన్సీ సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, నిర్దేశిత ప్రోటోకాల్స్ ప్రకారం అన్ని వైద్య సహాయక చర్యలు చేపట్టారని పైలట్, ఈ ఎం టి లు స్పష్టం చేశారు. రోగి ప్రాణాలు నిలబెట్టేందుకు చివరి క్షణం వరకు ఆక్సిజన్ సపోర్ట్, సి ఆర్ పి తో వేగవంతమైన తరలింపు వంటి అత్యవసర సేవలు అందించామని తెలిపారు. ఈ క్రమంలో 108 సిబ్బంది చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయం అని ప్రోగ్రాం మేనేజర్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 108 సేవలపై నమ్మకం ఉంచాలని, 108 ఎమర్జెన్సీ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సేవకు సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్



**మహదేవపూర్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్రలో మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు. పార్థివ దేహాన్ని నివాళులర్పించి భుజాలపై మోసి కన్నీరు విలపించారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మరణించగా ఆయన అంతక్రియలు మంథని నియోజకవర్గం ఖమ్మం పల్లి స్వగ్రామంలోని సీతంపల్లె వ్యవసాయ క్షేత్రం సమీపములో అంతక్రియలు నిర్వహించగా మంథని నియోజకవర్గంలోని అప్పుడున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పలు పార్టీలకు చెందిన నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాలు ఆయ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్. ఆన్కకారి ప్రభాకర్. పెండ్యాల మనోహర్. సునీల్. బొమ్మన మల్లారెడ్డి బొమ్మన భాస్కర్ రెడ్డి. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

- మండల స్థాయి సీఎంకప్ క్రీడల ఎంపిక
- మండల సీఎం కప్ క్రీడల చైర్మన్, ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 05(జనంసాక్షి) :** క్రీడలు మానిసికోల్లాసానికి దోహదపడుతాయని సీఎం కప్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సాంబయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక ను స్థానిక జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో వాలీబాల్ టాస్ వెసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పేరుతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, కరాటే పోటీలను నిర్వహించినట్లు వారు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి ఉంటుందని, జిల్లా స్థాయి క్రీడలు ముగిసిన తర్వాత రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, డీటీ రాహుల్, ఎస్సై రాజ్‌కుమార్, హెచ్ఎం సాంబశివరావు, వార్డు సభ్యులు రాజు, కృష్ణవేణి రామకృష్ణ, మధు, పీఈటీలు స్వరూప, పద్మశ్రీ. రమేష్, వెంకన్న, రవి, కరాటే మాస్టర్లు అబ్బు, హుస్సేన్, అథ్లెటిక్స్ కోచ్ కరిష్మా పాల్గొన్నారు.